## ఆర్డీఓకు వినతి



కావలి : శంభునికాపులను దళితుల జాబితాలో చేర్చడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఆర్డీఓ వంశీకృష్ణకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, సీహెచ్ వెంకటరత్నం, బాబు, రాధాకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా..


ప్రత్యేకాలంకరణతో పోలేరమ్మ ఆలయం

అల్లూరు : అల్లూరు గ్రామదేవతలైన పోలేరమ్మ, కలుగోళమ్మ, గంగమ్మ జాతర మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. దేశ విదేశాల్లో స్థిరపడిన అల్లూరీయులతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. నిర్వాహకుడు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి నివాసం నుంచి ఆయన సతీమణి శివప్రియ ఆధ్వర్యంలో 1001 కుండలతో మహిళలు సద్దిని ఊరేగింపుగా పోలేరమ్మకు సమర్పించారు. రాత్రి పోలేరమ్మ గ్రామోత్సవంతో పాటు మ్యూజికల్ నైట్ వేడుకగా జరిగింది.


పొంగళ్లు పొంగిస్తున్న మహిళలు



దుత్తలూరులోని విశ్వతేజ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు నూతన సంవత్సరానికి మంగళవారం వినూత్న రీతిలో స్వాగతం పలికారు. కరస్పాండెంట్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి పాల్గొన్నారు. – దుత్తలూరు

## సత్తాచాటిన విద్యార్థులు


జ్యోతి


కల్పన

కావలి : కొత్తసత్రంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు ఎల్లంగారి జ్యోతి, కల్పనలు రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో 2, 3 స్థానాలు కైవసం చేసుకున్నారు. దీంతో హెచ్‌ఎం శ్రీనివాసరావు, పీడీ మురళి మంగళవారం వారిని ప్రత్యేకంగా అభినందించారు.

- కలిగిరి : స్థానిక జెడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని వనిపెంట శ్రావణి జంప్‌రోప్ క్రీడా పోటీల్లో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి సత్తాచాటారు. దీంతో నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ క్రీడాపోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించింది. కాగా శ్రావణికి ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం అభినందనలు తెలిపారు.


గోల్డ్ మెడల్ సాధించిన శ్రావణి

- వింజమూరు(ఉదయగిరి) : వింజమూరు మండలం గుండెమడకల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయితేజ రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించాడు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో విద్యార్థిని హెచ్‌ఎం ప్రభాకర్‌రెడ్డి అభినందించారు.


సాయితేజకు అభినందన

## న్యాయ విజ్ఞాన సదస్సు

కావలి : పట్టణంలోని సబ్ జైలులో న్యాయవిజ్ఞాన సదస్సు మంగళవారం జరిగింది. అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ జి.విక్రమ్ సిన్హా ఖైదీలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, మెంబర్ ఎం.మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

## ఆయురారోగ్యాలతో ఉండాలి


రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి


మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కావలి : నూతన సంవత్సరంలో కావలి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, భోగభాగ్యాలు కలగాలని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

- ఉదయగిరి : ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.

## చెక్కుల పంపిణీ

కావలి : నియోజకవర్గంలో 17 మందికి రూ.12,67,723ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కావలిలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## డీఏఓ తనిఖీ

సంగం : స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయాధికారిణి(డీఏఓ) సత్యవాణి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలో ఎరువుల పంపిణీ, కొరతపై ఏఓ శ్రీహరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



కావలి : సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కావలిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ట్రంక్‌రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సీనియర్ నేత బలిజేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలు సరిచేయండి

ఆత్మకూరు : కులగణనపై జరుగుతున్న అవకతవకలను సరిచేయాలని ఎమ్మార్పీఎస్ సీమాంధ్ర అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య కోరారు. ఆత్మకూరు నాలుగో వార్డు సచివాలయం వద్ద మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రిజర్వేషన్ ఫలాలు దక్కకుండా చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కమిషనర్ గంగాప్రసాద్‌తో మాట్లాడారు. పల్లాల శ్రీనివాసులు, జనార్దన్, సుబ్బారావు, శేఖర్, డానియేల్ పాల్గొన్నారు.